# లింగవరం లంక వీధి మధ్య తారు రోడ్డు కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమైంది

## అడవి తల్లి బాటతో దామనాపల్లి పంచాయతీకి తారు రోడ్డు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 15:**గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీకి చెందిన కూటమి నాయకులు పేర్కొన్నారు. దామనాపల్లి పంచాయతీలోని లింగవరం నుండి లంక వీధి గ్రామాల వరకు ప్రభుత్వం చేపట్టిన "అడవి తల్లి బాట" కార్యక్రమం ద్వారా తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం హర్షణీయమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కూటమి నాయకుడు వంతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ఈ రోడ్డుకు అనేక మార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినప్పటికీ నిర్మాణం జరగలేదన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనే పనులు ప్రారంభమై రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల గ్రామస్థుల ఇబ్బందులు తొలగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కూటమి ప్రభుత్వం మంజూరు చేసినవేనని అన్నారు.అభివృద్ధి పనులకు అధికారంలో ఉన్న వైసీపీ సర్పంచ్లు, ఎంపీటీసీలు కూటమి నాయకులను ఆహ్వానించడంలేదని, కొంతమంది అధికారులు కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.దామనపల్లి పంచాయతీలో చేపడుతున్న పనులకు కూటమి నాయకులకు కనీసం సమాచారం కూడా ఇవ్వటం లేదని దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు, రమణమూర్తి, మస్త్యరాజు, గంగరాజు చిన్నయపడాల్, కేశవ సతీష్ తదితరులు పాల్గొన్నారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# శివాజీ నగర్ ప్రధాన కాలువకు మోక్షం





సానిటరీ ఇన్స్పెక్టర్ చొరవతో కాలువ ఇరువైపులా చెట్లు తొలగింపు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 15:** జీవీఎంసీ 13వ వార్డు జై భీమ్ నగర్ శివాజీ నగర్ ప్రధాన కాలువకు పూడిక తొలగింపుకు అడ్డంకుగా ఉన్న చెట్లను తొలగించి,కాలువ పూడిక తొలగింపు చర్యలు చేపట్టిన 13వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు. గత కొన్ని సంవత్సరాలుగా కాలువ పూడికతో నిండిపోవడం చెట్లు పెరిగిపోవడంతో జెసిబి దిగడానికి కూడా వీలు లేకపోవడంతో సిబ్బంది తో చెట్లను తొలగించి పూడికను తొలగించే చర్యలు చేపట్టారు. సోమవారం నుండి పూడిక తొలగింపు పనులు చేయనున్నట్లు వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# మహా శివరాత్రి వేడుకల్లో విస్తృతంగా పాల్గొన్న వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్





**విశాఖ దక్షిణం,పెన్ పవర్, ఫిబ్రవరి 15 :** మహా శివరాత్రి సందర్భంగా నగరంలోని పలు ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వీఎంఆర్డీఏ చైర్మ న్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ పాల్గొని భక్తి శ్రద్ధలతో శివారాధన చేశారు.ఎండాడ దరిలో ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన త్రిమూర్తి శివ జయంతి మహోత్సవంలో భాగం గా ఏర్పాటు చేసిన అభిషేక లింగ దర్శనం, స హస్ర లింగ దివ్య దర్శన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శనను తిలకించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మ కుమారీస్ ప్రతినిధి రామేశ్వరీ, సంఘ సేవకురాలు లక్ష్మీ భార్గవి తదితరులు హాజర య్యారు. పలు సంస్థల కళాకారులు నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, లయకా రకుడు పరమశివునికి ప్రీతికరమైన మహా శివరాత్రి రోజున ప్రతి ఒక్కరూ శివధ్యానంలో గడపాలని సూచించారు. శివారాధనలో పాల్గొ నడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపా రు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనం గా సత్కరించగా, పలువురు కళాకారులను ఆయన చేతుల మీదుగా సత్కరించారు. తదు పరి కైలాసగిరిపై ఉన్న మెహర్ బాబా దివ్య సమాజం ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్య క్రమంలో పాల్గొని భక్తి పూర్వకంగా పూజలు చేశారు. అలాగే కైలాసగిరిపై ఉన్న కైలాసనాధుని ఆలయంలో నిర్వహించిన శివరాత్రి మహోత్స వాల్లో పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహిం చారు.అనంతరం ఎం.వి.పి కాలనీ సెక్టార్1 లోని బ్రహ్మ కుమారీస్ కేంద్రంలో జరిగిన శివరా త్రి వేడుకల్లో పాల్గొని శివార్చన చేశారు. రామా టాకీస్ సమీపంలోని వినాయకనగర్ కాశీ విశ్వే శ్వర స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో శివాల యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కూడా పాల్గొని అభిషేకం చేశారు. ఆలయ ప్రతి నిధులు చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ను సత్కరించారు.

మహా శివరాత్రి సందర్భంగా నగరమంతటా భక్తి వాతావరణం నెలకొంది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం పర్యటనను పురస్కరించుకుని జిల్లా యంత్రాం గం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఐఎన్ఎస్ డేగా వద్ద అడ్వాన్స్ సెక్యూ రిటీ లైజన్ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో న గర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇంటెలి జెన్స్ డిఐజి అరిఫ్ హాఫీజ్ తదితర ఉన్నతాధికా రులు పాల్గొన్నారు.కలెక్టర్ వివరాల ప్రకారం, ఫిబ్రవరి 17వ తేదీ సాయంత్రం రాష్ట్రపతి వా యుమార్గం ద్వారా ఐఎన్ఎస్ డేగాకు చేరుకోను న్నారు. ఆమెకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వాగతం పలకనున్నారు. అనంతరం రాష్ట్రపతి ఐఎన్ఎ స్ చోళాకు వెళ్లి నౌకాదళాధికారులతో భేటీ కానున్నారు. సాయంత్రం నిర్వహించనున్న బ్యాంక్వెట్ విందులో కూడా పాల్గొననున్నారు. 18వ తేదీ ఉదయం నిర్వహించే అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొం టారు. అదే రోజు సాయంత్రం ఆమె తిరిగి ఢిల్లీకి ప్రయాణమవుతారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా హాజరవుతారని పేర్కొన్నారు.

పర్యటనలో భాగంగా ఐఎన్ఎస్ చోళా మరియు జెట్టీ పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను కలె క్టర్ స్వయంగా పరిశీలించారు. విధులు నిర్వర్తి స్తున్న అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కాన్వాయ్ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రతపై ప్రత్యేక సూచనలు జారీ చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. విద్యా ధరి, డిసిపి మేరీ ప్రశాంతి, నౌకాదళ అధికారులు మరియు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# ఘనంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పొందూరు. పిబ్రవరి 15:**పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో శ్రీ సుందర మల్లిఖార్జున స్వామివారి 83 వ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డి పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 25 జట్లు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు జరుగు ఈ పోటీలలో మొదటి రోజు సింగూరు జట్టుపై ఎస్ఎస్ఎంఎస్ కనిమెట్ట గెలవగా గోపాలపెంటపై కనిమెట్ట యూత్ గెలపోందగా నవబారత్ నగర్ పై భారతి ఐటిఐ గెలుపొందింది, రాపాక జూనియర్ ఎస్ ఎస్ ఎం గెలుపొందాయి ఈ పోటీలను సాదు శ్రీనివాసరావు, మెట్ట తిరుపతిరావు, రమేష్ ఆద్వర్యంలో పోటీలు జరగగా, మ్యాచ్ అంపెయ్యర్లుగా పైడి అన్నాజి, శ్యామ్ లు వ్యవహరించి, గ్రామ సర్పంచ్, ఎంపిటీసిలు పాల్గొని పోటీలను నిర్వహించారు. ఈ కబడ్డీ పోలీలను తిలకించేందు పరిసర ప్రాంతాలకు చెందిన వారు బారీగా తరలి వచ్చి పోటీలను ఆశక్తిగా తిలకించారు.

# రతన్ చంద్ నగర్ సిరమ్మ లేఅవుట్‌లో మహాశివరాత్రి వేడుకలు






ప్రదీప్ నాయుడు, సిరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు

**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చీపురుపల్లి నియోజకవర్గంలోని గరివిడి మం డలం రతన్ చంద్ నగర్ సిరమ్మ లేఅవుట్‌లో మహాశివరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో నెల్లిమర్ల నియో జకవర్గం వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్య క్షులు ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. శివాలయం లో స్వామివారిని దర్శించిన అనంతరం వారు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిర మ్మ మాట్లాడుతూ, గత సంవత్సరం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లో జరిగిన లో పాల్గొన్నామని గుర్తు చేసుకున్నారు. ఈ సంవత్సరం స్వగ్రామమైన గరివిడిలో మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన డం తనకు ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయ కులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పా ల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీతో శివాలయం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.



# గుడిలోవ బృహదల క్షేత్రం దేవాలయాభివృద్ధికి కృషి చేస్తాను - గంటా శ్రీనివాసరావు


**ఆనందపురం, పెన్ పవర్,ఫిబ్రవరి 15:**భీమిలి నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుడిలోవ బృహదల క్షేత్రం లో హరిహర నారాయణ స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, భక్తులు పూర్ణకలశంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 20142019 కాలంలో తమ ప్రభుత్వ హయాంలో ఆలయానికి రహదారి మార్గం ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం దేవాలయంలో కొన్ని మౌలిక సదుపాయాలు లోపిస్తున్నాయని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత అధికారుల అనుమతులతో ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

అనంత పద్మనాభ స్వామి దేవస్థానం సింహాచలం దేవస్థానం వంటి ప్రఖ్యాత క్షేత్రాల సరసన గుడిలోవ దేవాలయాన్నీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల భక్తుల రాకపోకలు పెరిగి ప్రాంతీయ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో పాటు ఆనందపురం పార్టీ అధ్యక్షుడు తాట్రాజ అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, చిక్కాల విజయబాబు, ఘట్టమనేని బోసుబాబు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.





## శివరాత్రి శోభ కిక్కిరిసిన శివాలయాలు

# ఘనంగా భక్తజన సందడి



**జి.మాడుగుల. పెన్ పవర్:అల్లూరి సీతారామరాజు జిల్లా ఫిబ్రవరి (15)** మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని సంతబయలు, గాంధీనగర్, వంజరి తదితర గ్రామాల శివాలయాల్లో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శివలింగాలకు అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలతో ఆలయాలు భక్తిశోభను సంతరించుకున్నాయి. భక్తులు ఉపవాస దీక్షలతో ఆలయాలకు చేరుకుని శివనామస్మరణ చేస్తూ పూజలు నిర్వహించారు. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకుని తమ కోరికలు నెరవేరాలని మహాదేవుని ప్రార్థించారు. ఆలయాల్లో పంచామృతాభిషేకం, బిల్వపత్రార్చన వంటి కార్యక్రమాలు శ్రద్ధాభక్తులతో సాగాయి. శివరాత్రి సందర్భంగా గ్రామాల్లో భక్తిగీతాలు, హరహర మహాదేవ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యేక ఆకర్షణగా వంజరి గ్రామంలో గెమ్మెలి సర్పంచ్ కొండబాబు ఆధ్వర్యంలో సంప్రదాయ కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా కోలాటంలో పాల్గొని శివరాత్రి వేడుకలకు ప్రత్యేక రంగులు అద్దారు. ఈ కార్యక్రమం భక్తి, సంస్కృతి సమ్మేళనంగా నిలిచి గ్రామస్తులను ఆకట్టుకుంది. మొత్తంగా జి.మాడుగుల మండల వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు శాంతియుతంగా, ఘనంగా ముగిశాయి. భక్తుల పాల్గొనడం, సంప్రదాయ కార్యక్రమాలతో ఈ పర్వదినం గ్రామాల్లో ఆధ్యాత్మిక ఉత్సవంగా మారింది.

## ఆధ్యాత్మికం పర్యాటకం ఒకే చోట.కుశలోయ జల పాదాలు.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 15 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం లోవముతా కుశ గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శివలింగాల వద్దకు మహాశివరాత్రి పర్వదినాన భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు.మహా శివలింగాన్ని దర్శించుకుని అభిషేకాలు,అర్చనలతో ఆ పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు.పరమేశ్వరుని బిజెపి మాజీ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు నిమ్మక సింహాచలం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ మేరకు సింహాచలం మాట్లాడుతూ.ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంతో పాటు ప్రకృతి ప్రేమికులను కట్టిపడేసే సుందర సహజ సిద్ధమైన జలపాతాలకు ప్రసిద్ధి చెందిందని గిరి శిఖరాల నుండి కొండ వాగులు ప్రవహిస్తూ ఏర్పడిన జలపాతాలు చూడడానికి ఎంతో అందంగా ఉంటాయన్నారు.ఇటీవల మంత్రి సంధ్యారాణి,కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఏజెన్సీ ప్రాంతాలలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసే దిశగా స్థానిక గిరిజనులతో సమన్వయం చేసి పర్యాటకానికి మెరుగులు దిద్ది కుశ లోయ జలపాతాలను ప్రారంభించారని మారుమూల ప్రాంతం కావడంతో ప్రయాణికులకు వీలుగా శని,ఆదివారాల్లో ఆర్టీసీ బస్సు సదుపాయం కూడా ఏర్పాటు చేశారు.పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున శివలింగాన్ని దర్శించుకుని సమీపంలో ఉన్న జలపాతాలను సందర్శించి ప్రత్యేక అనుభూతిని పొందుతున్నారని ఆనంద వ్యక్తం చేశారు.

# ఆర్కే బీచ్‌లో 41వ మహా కుంభాభిషేకం వైభవం

**కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు అభిషేకాలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 15:** మహాశివరాత్రి సందర్భంగా విశాఖపట్నంలోని వద్ద 41వ మహా కుంభాభిషేకం ఘనంగా, భక్తి పరవశంతో నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక మహో త్సవం కన్నుల పండువగా నిలిచింది.ఈ సంద ర్భంగా కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు పవి త్ర జలాలు, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వ హించారు. డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి స్వయం గా భక్తులచే అభిషేకాలు చేయించి కార్యక్రమా నికి ప్రత్యేక శోభ చేకూర్చారు. భక్తులకు రుద్రాక్ష లు, పసుపు తాళ్లు, ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేశారు.మహా కుంభాభిషేకం నేపథ్యం లో ఆర్కే బీచ్ పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. శివనామ స్మరణలతో సాగరతీరం మార్మోగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకు లు సమగ్ర ఏర్పాట్లు చేశారు. పోలీసుల గట్టి బందోబస్తు మధ్య కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా టి. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా విశాఖలో నిర్వహిస్తున్న మహా కుంభాభిషేకం దేశంలోనే అరుదైన ఆధ్యాత్మిక కార్యక్రమమని పేర్కొన్నా రు. లోకక్షేమం, విశాఖ నగరానికి ప్రకృతి వైపరీ త్యాల నుంచి రక్షణ కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.ఉత్సవ కమిటీ కన్వీనర్, తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి. రామ్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి, ప్రజల క్షేమం కోసం ఈ మహోత్సవాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇటువంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం విశాఖ వాసుల అదృష్టమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు , జనసేన నాయకులు , వైసీపీ నాయకులు , , టిఎస్ఆర్ కార్యదర్శి ఎస్.కే. భాష, దల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరలో దుర్గాలమ్మ సారె ఊరేగింపు





**కార్యక్రమానికి హాజరైన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 15 :** 35వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి మహాశివరాత్రి జాతర మహోత్సవం సందర్భంగా నిర్వహించిన సారె ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రసాద్ గార్డెన్స్ వద్ద కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే ఊరేగింపును ప్రారంభించారు. అమ్మవారికి భక్తులు వివిధ రకా ల స్వీట్లు, పిండి వంటలు సమర్పించి భక్తిశ్రద్ధల తో ఊరేగింపుగా తరలివెళ్లారు. టపాసులు, బాణాసంచా, డప్పుల సవ్వడితో ప్రాంతం మొ త్తం ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది.

మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పరవ శంతో అమ్మవారికి మంగళహారతులు సమర్పిం చారు. ప్రసాద్ గార్డెన్స్ యూత్ సభ్యులు, దుర్గామాంబా యువజన సంఘం ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు మరియు కాలనీవాసులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



సాంప్రదాయబద్ధంగా, శ్రద్ధా భక్తులతో సాగిన ఈ సారే ఊరేగింపు 35వ వార్డులో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

# మత్స్యపురం జంక్షన్ వద్ద భారీగా గంజాయి పట్టివేత బొలెరో వాహనం ఐదుగురు అరెస్ట్





**జి.మాడుగుల పెన్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఫిబ్రవరి (15)** మండలంలోని మత్స్యాపురం జంక్షన్ వద్ద పోలీసులు నిర్వహించిన సాధారణ వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. తేదీ 14.02.2026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన ా= 10 ఖ 0155 నంబరు గల మహీంద్రా బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా,ాంజ సంచుల్లో ప్యాక్ చేసిన సుమారు 1000 కిలోల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.

ఈ మేరకు గంజాయి సరుకు, వాహనం తో పాటు మూడు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పాడేరు డీఎస్పీ ఆర్. అభిషేక్ వెల్లడించారు. సంఘటన స్థలంలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా, వాహనం డ్రైవర్‌గా ఉన్న మరో నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై జి.మాడుగుల పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 07/2026గా కేసు నమోదు చేసి, చీణూా చట్టంలోని సెక్షన్లు 20(ఎ)(అఅ)(ఎ), 25 తీ/ష 8(ఎ) కింద విచారణ చేపట్టారు. ప్రాథమిక దర్యాప్తులో పొరుగు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అంతర్గత మార్గాల ద్వారా ఈ నిషేధిత సరుకును తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం ఆరుగురు నిందితుల్లో నలుగురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందినవారు, ఒకరు అనకాపల్లి జిల్లాకు చెందినవారు కాగా, మరొకరు ఒడిశా రాష్ట్రానికి చెందినవారని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టడంతో పాటు, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న విస్తృత నెట్‌వర్క్‌ను వెలికితీయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ మత్తు పదార్థాల రవాణా అడ్డుకట్టపడినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో మారుమోగిన

# శివనామస్మరణం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 15:** గూడెం కొత్త వీధి మండలంలోని నిమ్మలపాలెం, రింతాడ, ఆర్‌వి నగర్, మంగళపాలెం గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో కళకళలాడాయి."హర హర శంభోడ శంకర హర హర మహాదేవ" నినాదాలతో గ్రామాలు మారుమోగాయి.ప్రసిద్ధ శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రింతాడ,సంకాడ పంచాయతీ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అభయ లింగేశ్వరా స్వామి గుడిలో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రి ప్రాధాన్యతను వివరించడంతో పాటు హిందూ సంస్కృతి, సంప్రదాయాలపై భక్తులకు అవగాహన కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు భజనలు, కోలాటం, దింసా నృత్యాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణాలు భక్తిశ్రద్ధలతో నిండిపోయాయి.నిమ్మలపాలెం ఆలయ ధర్మకర్త మామిడి నాగేంద్ర, స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, ఎం. బాలయ్య, ఎం. మురళీకృష్ణ, డి. వీరన్నపడాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు డి. సోమలింగం పాల్గొన్నారు. రింతాడ ఆలయంలో ఏఎంసీ డైరెక్టర్ మొట్టడం సర్బన్నదొర, గ్రామ పెద్దలు తదితరులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## శివపూజలో సర్పంచ్ బాలి రాంబాబు నాయుడు కుటుంబం



**ఆనందపురం, పెన్ పవర్,ఫిబ్రవరి 15:**మండలం లో తర్లువాడ పంచాయతీ లో మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకుని బాలాజీ హిల్స్ పై కొలువైన పరమేశ్వరుని శివాలయంలో కుటుంబ సమేతంగా వేద పండితులు మంత్రోచ్చారణ మద్యలో భక్తి శ్రద్ధలతో పూజ లో పాల్గొని తర్లువాడ పంచాయతీ సర్పంచ్ బాలి రాంబాబు నాయుడు పరమేశ్వరుని మెండైన ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం ఆయన భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.మన జీవితంలో అస్తులు, అంతస్తులు, అధికారాలు ఉన్నా పరమేశ్వరుని అనుగ్రహం లేనిది అంతా శూన్యం అని అన్నారు.నా జీవితంలో మొదటి ప్రాధాన్యత ఆథ్యాత్మికతకే ఇస్తానని శివరాత్రి రోజున పంచాయతీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకోవడం జరిగింది అని అన్నారు.దేవుని తోడు ప్రజలు సహాయ సహకారాలు ఉన్నంత వరుకూ ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటానని అన్నారు.

